

# మావయ్య ఎమ్మెస్సీ

కళ్యాణి

అప్పటిదాకా సూర్యుడి ఆగడాల్ని భరించిన ఆకాశం కందిపోయిన తన మోముని చీకటి వెనుక దాచేసి జాబిల్లిని ఆహ్వానించడానికి సిద్ధమవుతోంది. పెరట్లో మొక్కల మధ్య తిరుగుతూ ప్రకృతిలోని అందాల్ని బేరీజు వేసే ప్రయత్నంలో ఉన్నాను. క్రమం తప్పకుండా నేను రోజూ చేసే పనులలో ఇది ఒకటి. మొక్కలన్నా, పూలన్నా నాకెంతో ఇష్టం.

'నీ కోసం జీవితమంతా వేచాను సందెలలో' గట్టు మీదున్న రేడియోలోంచి వస్తోంది బాలు గొంతు. ఎంత భావుకత ఆ కవి హృదయంలో! ఈ పాట విన్నప్పుడల్లా మధు గుర్తొస్తాడు నాకు. తన సమక్షంలో ఈ పాట వినాలని, భావ మాధుర్యం తనతో పంచుకోవాలనీ... అర్థంలేని, అంతంలేని ఆలోచనల్లో విహరిస్తుండగానే వినపడింది అమ్మ గొంతు "రండి రండి" అంటూ. ఎవరో వచ్చి నట్టున్నారు అని లేవబోయేంతలోపే గట్టిగా వినపడింది విస్సు మావయ్య కంఠం! విస్సు మావయ్య!

ఛెంగున లోపలికి పరిగెత్తాను. మావయ్యంటే నాకెంతో ఇష్టం. చుట్టాలందరిలోకి రాకపోకలు ఎక్కువగా సాగించేది ఈ మావయ్యే! వాళ్ళ ఊరు వెళ్లడం తక్కువే అయినా అక్కడ కబుర్లు కళ్లకి కట్టినట్టు చెప్తాడు. నాకు బోల్డు చనువుంది మావయ్య దగ్గర. మేము సొంత ఇల్లు కట్టు కున్నప్పుడు మాట సాయమే కాక ధన సహాయం కూడా చేశాడు. అందుకే నాన్నకి, అమ్మకి కూడా విస్సు మావయ్యంటే అభిమానం.

చేతిలోంచి సంచీ తీసుకుంటుంటే అన్నాడు "ఏం కళ్యాణీ బావున్నావా? ఎలా ఉంది నీ చదువు? రెండు సంవత్సరాలైంది చూసి, క్రితంసారి వస్తే హాస్టలుకి వెళ్లిపోయావు" అంటూ తల మీద చిన్న దెబ్బ వేశాడు. అప్పటి దాకా గమనించనే లేదు మధు కూడా వచ్చాడని. రిక్షా డబ్బులిచ్చి లోపలకి వస్తూ కళ్లతోటే పలకరించాడు. నా మనసు పురి విప్పిన నెమలిలా నాట్యమాడింది. విస్సు మావయ్య వాళ్ళు దత్తత తీసుకున్న కొడుకు మధు. దత్తు తీసుకున్నాక వాళ్లకి వేణు పుట్టాడు. మధుకి నన్నిచ్చి చెయ్యాలని మావయ్య ఉద్దేశం. మాటల్లో అప్పుడప్పుడూ బైట పడ్డాడు. నిజం

## బాలీవుడ్ బాణీ

**ఇం**దులో కొత్తేముంది? గోవింద అంటేనే నాట్యం చేసే నటుడే కదా! అంటారా? అలాకాదు. ఈ డాన్సులో ఓ ప్రత్యేకత ఉంది. అలాంటిలాంటి సందర్భాల్లో చేసిన డాన్సు కాదిది. పుత్రుడుదయించిన శుభవేళ, భాంగ్రా కళాకారులను పిలిపించి, వారి చేత చేయించడమే కాక, తను గూడా వారితో కలిసి మరీ చేసిన డాన్సిది. ఎందుకంటారు? ప్రస్తుతం షారుఖ్‌ఖాన్ తరువాత, తనే హీరో అన్న సంగతి ఎరిగినవాడు కనుక, ఆ పేరు నిలబెట్టుకోవడాని కన్నమాట! అంతే కాదు, ఆ రోజు ఆస్పత్రి బయట బీదసాదలకు బోల్డంత డబ్బు కూడా పంచేశాట్ట! ఇమేజ్ నిలుపుకోవడానికి హీరోలు పడే పాట్లు అన్నీఇన్నీ కావు కదా!



మసూద్ అన్సారి

చెప్పాలంటే నాకూ మధు అంటే చిన్నప్పటి నుండీ అభిమానం. ఇష్టం. ఈసారి ఆ విషయమే మాట్లాడడానికి వచ్చాడనిపిస్తోంది నాకు.

కుశల ప్రశ్నలు అయ్యాక టీ కలపడానికి లోపలికి వచ్చాను. "బావున్నావా?" మధు పలకరింపు వెనకాలే. నవ్వుతూనే తలూపాను.

"ఏంటి నీకు టీ కలపటం కూడా వచ్చా" నవ్వుతున్నాడు.

"ఏం నేర్పించమంటావా" నవ్వు అదిమి పెడుతూనే అడిగాను.

కొంచెంసేపు తరువాత అన్నాడు. "నాకు ఉద్యోగం వచ్చింది. విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా, వచ్చే ఫస్టుకి జాయినవ్వాలి".

నాకు చెప్పడంలో మధు ఆంతర్యం నాకర్థమైంది. కానీ అమ్మవాళ్ల ఉద్దేశమేంటో? అదీకాక నేను ఎమ్మెస్సీ చెయ్యాలని అనుకుంటున్నాను. జెనిటిక్స్‌లో ఎమ్మెస్సీ చెయ్యాలని నా చిరకాల వాంఛ. అందుకు ప్రిపేరు అవుతున్నాను కూడా. మావయ్య ఏమంటాడో? ఆలోచనలను పక్కకి నెట్టి టీ ఇవ్వడానికి కదిలాను.

ఆ మర్నాడు భోజనాలు అయ్యాక అసలు విషయం ఎత్తాడు మావయ్య. వాళ్ల ఫ్రెండుని కలవాలంటూ వెళ్లాడు మధు.

"మధుకి ఉద్యోగం వచ్చింది. కళ్యాణి చదువు ఈ ఏడాదితో పూర్తవుతుంది. ఆ శుభకార్యం జరిగిపోతే నాకూ నిశ్చింతగా ఉంటుంది.

పక్కగదిలో పుస్తకం చదువుతున్న నాకు నవ్వొచ్చింది. అమ్మవాళ్లు అనవలసిన మాట మావయ్య అంటున్నాడు. నాన్న అందుకున్నారు. "అది సరే విశ్వం! మా అమ్మాయి ఎమ్మెస్సీ చేద్దాం అనుకుంటోంది. వాళ్ల కాలేజీలో సీటు కూడా వస్తుంది దానికి ఈజీగా. కాబట్టి ఇంకో రెండేళ్లు ఆగాలి."

'చాల్లెండి బావగారు! మీరు వంత పాడుతారు మీ అమ్మాయికి. ఇప్పుడు తను ఎమ్మెస్సీ చేసి ఎవరిని పోషించాలి? ఊళ్లేలాలా? ఉద్ధరించాలా? మా మధుకీ ఉంది చక్కటి ఇంజనీరు ఉద్యోగం'.

ఆశ్చర్యపోయాను! మావయ్యేనా మాట్లాడేది? ఒళ్లు మండిపోయింది. ఎమ్మెస్సీ ఎందుకు అంటాడేమిటి? పోషించే ప్రసక్తి ఎందుకు మధ్యలో? గబగబా ఆ గదిలోకి వెళ్ళి అడుగుదాం అనుకున్నాను.

ఇంతలో అమ్మ అంది. "కాదులే అన్నయ్యా! దానికి పట్టుదలగా ఉంది ఎమ్మెస్సీ చెయ్యాలని. నాతో కూడా చాలాసార్లు అంది. చదవగల సామర్థ్యం ఉంది కదా! చెయ్యనీ పోనీ!"


"నువ్వూరుకోవే ముందు" ఆడపిల్లలు ఎక్కువ చదివితే వాళ్ల ఆలోచనలు, ఊహలు ఆకాశంలో ఉంటాయి. అయినా నేనే మాట్లాడుతానులేవే కళ్యాణితో వీలు చూసుకుని".

నేను ఎమ్మెస్సీ చదవటం మావయ్యకేమాత్రం ఇష్టం లేదని తెలుస్తూనే ఉంది. నన్ను అడిగినప్పుడు ఎలా డిఫెండు చేసుకోవాలో ఆలోచిస్తూ కూర్చున్నాను.

ఆ సాయంత్రమే డాబా మీద అడిగాడు నన్ను. చదువుతానని ఖచ్చితంగా చెప్పాను. కోపం నిగ్రహించుకుంటూ అన్నాడు. "అది కాదే కళ్యాణీ! ఎమ్మెస్సీ చేస్తే టైము వృథా తప్ప ఏం ప్రయోజనం లేదు. అంతగా కావాలంటే ఉద్యోగం చేద్దువుగానీ. ఎమ్మెస్సీ రెండేళ్లు మాత్రం వృథా".

"కాదులే మావయ్యా! ఎమ్మెస్సీ చేస్తే ఇంకా మంచి ఉద్యోగం వస్తుంది. రేపు నా కాళ్ల మీద నిలబడాల్సిన పరిస్థితులు వస్తే ఈ డిగ్రీనే సాయపడేది. అర్థం చేసుకో ప్లీజ్" నా వాదనలో పాయింట్స్ వరస కుదరకపోవటం తెలుస్తూనే ఉంది నాకు. కానీ మావయ్యని ఎలా ఒప్పించటం?

ఇంక తారాస్థాయికి అందుకున్నాడు మావయ్య. "అంటే ఏంటి నీ ఉద్దేశం! మా వేణుగాడిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతున్నట్టున్నావు. రేపు నీ కొడుకు నన్ను వదిలేస్తే



నా గతి ఏంటి అని అడుగుదామన్నట్టు ఉంది నీ వాలకం. ఇప్పుడే చెప్పేస్తాను మీ అమ్మకు నీ కూతురు నా కోడలుగా అక్కర్లేదని. అంతేగాని ఇలాంటి మాటలు నాకు నచ్చవు" అంటూ కిందకి దిగి వెళ్లిపోయాడు.

మధు కంటే చిన్నవాడైనా వేణు డిగ్రీలోనే ఎవరినో ప్రేమించానని చెప్పి ఇంట్లో పెద్ద రభస చేశాడు. మావయ్య వాళ్ల అనుమతి లేకుండానే పెళ్లి చేసుకున్నాడు. దానితో మావయ్యకి తల కొట్టేసినట్టు అయింది. ఇంట్లో వాళ్లకి తెలియకుండానే టోఫెల్ రాసి స్టేట్సు అంటూ వెళ్లిపోయాడు. అంతలా తెలుసుకోకుండా ఎలా ఉన్నారో మావయ్యకి ఇప్పటికీ అర్థంకాని విషయం. ఆ తర్వాత అక్కడే సెటిలయి పోయాడు. తను చేసుకున్న అమ్మాయిని తీసుకెళ్లలేదు. ఆ అవమానం భరించలేక ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుందని విన్నాను. మావయ్య తల ఎత్తుకోలేక ట్రాన్స్‌ఫర్ చేయించుకుని ఇప్పుడుంటున్న నాగాయలంక వచ్చేశాడు.

కానీ ఇదేమీ మనసులో పెట్టుకుని మాట్లాడలేదు. నేను అనాలోచితంగా అనేశాను. మావయ్యకి మాత్రం అదే అర్థమై ఉంటుంది. నాకు కళ్లలో నీళ్లు తిరిగాయి.

ఎప్పుడొచ్చాడో మధు వెనక నుండి అన్నాడు. "అది కాదు కళ్యాణీ! నాన్నకి ఇష్టం లేనప్పుడు ఆ ఎమ్మెస్సీ చెయ్యకపోతేనేం! అంత వాదనలెందుకు. పెళ్లయ్యాక నేను నీ చేత చేయిస్తాను. ఆ హామీ కూడా ఇస్తున్నాను సరేనా!"

"మధూ! సిల్లీగా మాట్లాడకు. ఇప్పుడే ఇంత అడ్డు చెప్తున్నాడు. రేపు పెళ్లయ్యాక కనీసం పుస్తకాలవైపు కూడా చూడనీయడు మావయ్య. అయినా నా ఎమ్మెస్సీ కోసం ఇంతమంది వాదించుకోవటం ఎందుకో నాకర్థం అవట్లేదు. నువ్వు చదివితే ఇలాగే అడ్డు పడ్డాడా మావయ్య? అయినా మా అమ్మ నాన్న ఒప్పుకున్నారు, మధ్యలో మావయ్యకెందుకు బాధ? ఆడపిల్ల అనగానే చాలు ఎంత పై చదువులు చదివినా అందరి ఆలోచనలు నేలబారుగానే ఉంటాయి. ఒక్కళ్లు కనీసం ఒక్కళ్లు కూడా ప్రోత్సహించరు" ఉక్రోషం ఆపుకోలేక మధు ముందు అరిచాను.

"ఇప్పుడు అవన్నీ మాటలు ఎందుకు? నాన్నకి ఇష్టంలేని పని చెయ్యడమెందుకు అని చెబ్దామనుకున్నాను. నా అభిమానం, నా మనసు నీకు తెలియనివి కావు. ఒక్కటి గుర్తుంచుకో. నీ ఎమ్మెస్సీ మూలంగా నాన్న అన్నట్టు మన పెళ్లి జరగకపోతే మాత్రం నాకంటే చెడ్డవాడుండడు. నిన్ను చంపి నేను ఛస్తాను" పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ మధు వెళ్లిపోయాడు. కళ్లు తుడుచుకోవటం మానేసి మధు వెళ్లిన వైపే చూస్తుండిపోయాను. ఎంత సున్నితంగా చెప్పాడు నువ్వు లేందే ఉండలేనని! అప్పుడు మళ్లీ అనుకున్నాను మధు అంటే నాకందుకే ఇష్టమని.

ఆ తర్వాత రెండు రోజులకి మావయ్య వాళ్లు వెళ్లిపోయారు. ఆ రెండు రోజులు విస్సు మావయ్య చాలా ముభావంగా ముక్తసరిగా మాట్లాడాడు. నాకు చాలా ఆశ్చర్యం అనిపించింది. ఒక ఆడపిల్ల అందులోనూ మధ్య తరగతి ఆడపిల్ల "పై" చదువు చదవాలంటే ఎన్ని మూతి విరుపుల్ని భరించాలి! ఎంత మందిని ఒప్పించగలగాలి! భగవంతుడా! అందుకే ఈ దేశంలో చదువుకున్న ఆడవాళ్ల సంఖ్య చాలా తక్కువగా పెరుగుతోంది.

మావయ్య వాళ్లు వెళ్లిన దగ్గర నుండి వీలైనప్పుడల్లా మావయ్య ఎంత మంచివాడో, ఎన్ని విధాలుగా గతంలో మాకు సహాయం చేశాడో అమ్మ స్తుతి చేయటం మొదలు పెట్టింది. అన్నీ విన్న తర్వాత కూడా ఖచ్చితంగా నా చదువు ఆపనని అనుకున్న విధంగానే ఎంట్రెన్స్ రాశాను.


పరీక్షకి వెళ్లే ముందు రోజు మధు పంపించిన "బెస్టాఫ్ లక్" కార్డు వచ్చింది. నాకున్న అనుమానాలన్నీ పటాపంచలై పోయినాయి. మనసులో ఎక్కడో ఉన్న సంకోచం ఎగిరిపోయింది. మధు నన్ను అర్థం చేసుకున్నాడు అది చాలు. కొండంత ఉత్సాహంతో పరీక్షకు వెళ్లాను. ఊహించుకున్నట్టే మంచి ర్యాంకు వచ్చింది. అన్నీ సవ్యంగానే జరుగుతున్నా మనసులో ఓ మూల పీకుతూనే

## బాలివుడ్ బాణి



కొంత కాలం క్రితం 'అన్నా కెరినీనా' పాత్ర చేయమంటూ డింపుల్‌కు ఆహ్వానం వచ్చింది. ఆనవల మొత్తం చదివేసి ఆ పాత్రకు తనను తాను మలచుకునేందుకు శ్రమించింది డింపుల్. కానీ ఆ చిత్రం తయారు కానే లేదు. దాంతో విసిగి టి.వి. సీరియల్‌గా ఆనవలను రూపొందించేందుకు నిర్ణయించు కుంది డింపుల్. ప్రధాన భూమిక తనే అనుకొంది! పోనీ ఇక్కడైనా ఆమెకు అదృష్టం కలిసొస్తుందను కుందాం. ఎందుకంటే, చిత్ర రంగంలో ఆమె పుత్రిక ట్వింకిల్ ఆమెకు పోటీగా తయారైంది మరి.

మసూద్ అన్సారీ



## బాలీవుడ్ బాణి

ఈ మధ్య ఒక హీరోయిన్‌ను అనుకోవడమూ, ఆ తరువాత ఆమెను వద్దనుకుని మరో హీరోయిన్‌ను తీసుకోవడమ ఎక్కువయ్యాయి. 'యుగ్ పురుష్' లో శ్రీదేవిని ఎన్నుకున్నారు. ఆవిడ నిష్క్రమించింది. ఆమె పాత్ర మనీషా కోయిరాలాను వరించింది. అలాగే కజోల్ చెల్లెలు మనీషాను వద్దనుకుని మళ్లీ మనీషానే తీసుకున్నా రట మరో చిత్రంలో. ఈ లెక్కన మనీష రెడీ మేడ్ అండ్ రెడీఫర్ టేక్ హీరోయిన్‌గా పేరుపడుతున్నదేమో! ఇలాగైనా కొన్ని చిత్రాలు మంచివి చేస్తుందేమో చూద్దాం.

**మసూద్ అన్సారీ**



ఉంది. మావయ్య సంబంధం వద్దు అనేస్తాడేమో అని. ఏది జరిగినా దేవుడిదే భారం అనుకుని కాలేజీలో కూడా జాయినయ్యాను.

ఆ తర్వాత వేసవి సెలవులకి ముహూర్తాలు పెట్టించమంటూ మావయ్య దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది. ఆ ఆశ్చర్యంలోంచి తేరుకునేలోగా మధు భార్యగా అతని జీవితంలో అడుగు పెట్టాను. మావయ్య ఎలా ఒప్పుకున్నాడో ఇప్పటికీ నాకు ఆశ్చర్యమే! అదే మధుతో అంటే నవ్వేస్తాడు. "పోనివ్వు! నాన్న ఒప్పుకున్నారు. నువ్వు నాకు దక్కావు. అవన్నీ ఎందుకు ఆలోచించటం" అంటాడు. పెళ్లికి ముందు మావయ్య చెప్పాడు నా ఎమ్మెస్సీ అయ్యేదాకా తను మా దగ్గరికి రాడుట. ఆ తర్వాత కూడా నా ఎమ్మెస్సీ గుర్తించడుట. నాకు కోపం వచ్చినా మధు కోసం ఊరుకున్నాను. నిజంగానే నా ఎమ్మెస్సీ రెండేళ్లు కూడా నాతో మాట్లాడలేదు. చూడటానికి కూడా రాలేదు. నవ్వుకున్నాను మావయ్య పంతానికి. మధు సహచర్యంలో రోజులు సాఫీగా గడచి పోతున్నాయి. నేను అనుకున్నది సాధించానని నాకెంతో తృప్తిగా ఉంది.

* * *

ఇది జరిగి మూడేళ్లు కావస్తోంది. ప్రస్తుతం మావయ్య మా దగ్గరే ఉంటున్నారు. నాకు ఒక జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా ఉద్యోగం వచ్చింది. మావయ్య మళ్లీ మనుపటిలాగే అభిమానంగా ఉంటున్నారు. మావయ్యని అలా చూస్తే నాకెంతో నిశ్చింతగా ఉంటుంది.

అన్నీ సాఫీగా జరిగిపోతున్నాయి అనుకుంటుండగా ఒకరోజు మధు శుభవార్త అంటూ ఓ సాయంత్రం ఇంటి కొచ్చాడు. ఏంటి అని అడిగేలోపు తనే చెప్పేశాడు ట్రయినింగ్ మీద ఆస్ట్రేలియాకి కంపెనీ పంపిస్తోందని. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న అవకాశమనీ. అందరికీ రాదని. అలాగే బోల్డు కబుర్ల ప్రవాహంలో ముంచెత్తాడు.

ఆ వార్త విన్నప్పుడు మావయ్య మొహం నాకింకా గుర్తుంది. చాలాసేపు ఏం మాట్లాడకుండా అలాగే కూర్చున్నారు. తర్వాత నాతో అన్నారు. "ఏమ్మా! చరిత్ర పునరావృతమవుతోందేమో! ప్రయాణం దగ్గరవుతున్న కొద్దీ మావయ్య మధుతో మనస్ఫూర్తిగా మాట్లాడడమే మానేశారు. మధు నా దగ్గర బాధ పడేవాడు. ఎవరికీ నచ్చజెప్పలేక నిస్సహాయంగా ఉండిపోయేదాన్ని.

నాతో చాలాసార్లు అన్నారు మావయ్య "ఎమ్మెస్సీ చేసి మంచి పని చేశావు. నేను ఛాదస్తంగా మాట్లాడి వద్దన్నా పట్టించుకోకుండా ఎదిరించి చదివావు. చాలా మంచి పని చేశావు". నాకు అర్థమైంది మావయ్య మనసులో సంక్షోభం! కానీ ఏం చెప్పను ఓదార్పుగా! నా మధు మీద నాకు నమ్మకం ఉన్నా పన్నెండు నెలలు వదలి ఉండాలంటే బెంగగానే ఉంది.

వెళ్లే ముందు చెప్పాను. "పెళ్లికి ముందు ఏమన్నావో గుర్తు తెచ్చుకో. మన పెళ్లి జరగకపోతే నన్ను చంపి ఛస్తానన్నావు. నీ ఈ ఏడాది ట్రయినింగ్ తర్వాత మన పెళ్లి ఫెయిల్ అయ్యే పరిస్థితులు వస్తే మాత్రం నిన్ను చంపి నేను ఛస్తాను" అన్నాను. హాయిగా నవ్వేసి దగ్గరకు తీసుకున్నాడు.

వెళ్ళే రోజు ఎయిర్‌పోర్టుకి రాననేశారు మావయ్య. చేసేదిలేక ఒక్కదాన్ని వెళ్లి మధుకి వీడ్కోలు చెప్పి వచ్చేటప్పటికి ఇంట్లో మావయ్య స్నేహితులు కాబోలు ఉన్నారు. మావయ్య రోజూ వెళ్లే పార్క్‌లో ఫ్రెండ్స్ అయ్యుంటారు. వాళ్లని పలకరించి గబ గబా లోపలకి వచ్చి వాళ్లకి టీ కలుపుతుంటే మావయ్య గొంతు వినపడింది. "ఆ ఫోటోలో ఉన్నది మా కొడుకు, కోడలే. మావాడు ట్రయినింగ్ మీద ఆస్ట్రేలియా వెళ్లాడు. మా కోడలు కళ్యాణి కాలేజీలో లెక్చరర్‌గా చేస్తోంది. ఎమ్మెస్సీ జెనిటిక్స్ చేసింది. అవునండీ ఎమ్మెస్సీ చేసింది. చాలా మంచిపిల్ల!"

నా పెదవుల మీదకి అనుకోకుండానే చిరునవ్వు వచ్చింది. పెళ్లికి ముందు మా విస్సు మావయ్య పంతం, నేను ఎమ్మెస్సీ చేసినా గుర్తించనని వాదించడం అన్నీ ఒక్కసారిగా గుర్తొచ్చాయి. ఇప్పుడు మావయ్యని చూస్తుంటే ఒక్కసారిగా గుండె లోతుల్లోంచి అభిమానం పొంగుకు వచ్చింది. కొడుకు మీద నమ్మకాన్ని నాలో దాచుకుందామని ఆరాటపడే విస్సు మావయ్యంటే నాకందుకే బోల్డు ఇష్టం. నా కళ్లలో నీళ్లు తిరిగాయి. అవును! మావయ్య అంటే నాకు చాలా అభిమానం. ●

